Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | సంపుటి :2 | సంచిక: 76 | హైదరాబాద్ | 08 ఆదివారం డిసెంబర్ 2024 | పేజీలు: 8

## కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను

# పోషించారా?





● గెలిస్తే ఉప్పొంగడం... ఓడితే కుంగిపోవడమా కేసీఆర్? ● కేసీఆర్ స్థాయికి కుంగిపోవడం తగదు ● ఓడిపోగానే ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు ● కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారు ● తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ● నల్గొండలో కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహణ ● మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం పోతడి ● కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు సూచన ● బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

నల్గొండ,డిసెంబర్7(తెలంగాణ వీణ):

వివరాలు 2లో

# కూటమికి సారథ్యం వహిస్తా

భాగస్వామ్య పక్షాలు కోరితే సిద్ధంగా ఉన్నా..

చానల్ ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు

మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల మిశ్రమస్పందన

కోల్‌కత్తా, డిసెంబర్7(తెలంగాణ వీణ):

ఇండియా కూటమికి నాయకత్వం వహించేందుకు సిద్ధంగా ఉన్నానన్న బంగాల్ సీఎం, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటనపై భాగస్వామ్య పక్షాల నుంచి మిశ్రమస్పందన వ్యక్తమవుతోంది. భాగస్వామ్య పక్షాలు కోరితే ఇండియా కూటమికి సారథ్యం వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఓ జాతీయ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మమతా బెనర్జీ పేర్కొనటంతో చర్చ మొదలైంది. ఇండియా కూటమిని తానే ఏర్పాటు చేశానన్న దీదీ దాన్ని సరిగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సారథి స్థానంలో ఉన్న వారిపై ఉందన్నారు.కాంగ్రెస్ సరైన ప్రదర్శన చేయకపోతే తానేం చేయలేనంటూ హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకొని మమతా బెనర్జీ అన్నారు. బంగాల్ సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. జాతీయస్థాయి బాధ్యతలకు సంబంధించి మమతాబెనర్జీ సామర్థ్యాన్ని ప్రశ్నించింది.



02

# పోరాటమే ఊపిరిగా ముందుకు సాగుతా

తెలంగాణను అగ్రభాగానా నిలుపుతా

ఎక్స్ వేదికగా సిఎం రేవంత్ ఆసక్తికర పోస్ట్

హైదరాబాద్,డిసెంబర్7(తెలంగాణ వీణ):

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయాక,కాంగ్రెస్ గెలవడం.. ఆపై రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించడం ఏడాది పూర్తి చేసుకుంది. రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ కొలువు తీరింది. ఈ సందర్భంగా మాజీ ప్రధాని జవహార్ లాల్ నెహ్రూ జయంతి నవంబర్ 14వ తేదీ నుంచి మొదలు సోనియా గాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9వ తేదీ వరకు.. ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్ణయించింది. ఈ ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా జరుపుతోంది.



మిగతా 2 లో

# ప్రజాపాలన దినోత్సవాలు

9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ

కెసిఆర్‌ను ఆహ్వానించిన మంత్రి పొన్నం

హైదరాబాద్,డిసెంబర్7(తెలంగాణ వీణ):

తెలంగాణ రాష్ట్రంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఈనెల 9న సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం అందింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానం అందజేశారు. ముందుగా సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రి పొన్నం మర్యాదపూర్వకంగా కలిశారు.



మిగతా 2 లో

## నిబంధనల ప్రకారం

# కోడెల పంపిణీ

దుష్ప్రచారం చేస్తే చర్యలు తప్పవు

వేములవాడ వివాదంపై మంత్రి కొండా సురే

హైదరాబాద్,డిసెంబర్7(తెలంగాణ వీణ):

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని కోడెలను అక్రమం విక్రయించినట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖల మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా దుష్ప్రచారం జరిగిందంటూ, ప్రచారంలో ఉన్న వార్తలను ఖండించారు. గత ప్రభుత్వ హయాంలో వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు సమర్పించిన కోడెల సంఖ్య పెరుగుతుండటంతో కోడెల నిర్వహణ భారంగా మారి చాలా కోడెలు మరణించిన విషయాన్ని మంత్రి కొండా సురేఖ గుర్తు చేశారు.



మిగతా 2 లో

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
# తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## 30 ఏళ్లలో 4 లక్షల రైతు ఆత్మహత్యలు

సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదిక దేశం లో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్టు చూపింది. సమస్యల వలయంలో చిక్కుకు న్న అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్న తీరును ఈ నివేదిక సోదా హరణంగా వివరించింది. అన్నదాతలే గోసతీస్తుంటే వారి మీద ఆధారపడ్డ వ్యవసాయ కార్మికుల కుటుంబాల పరిస్థితి ఎలా బావుంటుందని ప్రశ్నించింది. దేశ వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మి కుల బలవన్మరణాలు పెరిగిపోతుండటానికి ఇదొక ముఖ్య కారణమని ఆ నివేదిక కుండ బద్దలు కొట్టింది. ఈ పరిస్థితిని తక్షణమే మార్చాలని పేర్కొనడంతో పాటు, దానికి అవసరమైన కనీస చర్యలనూ సూచించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పించడంతో పాటు, దేశ వ్యాప్తంగా తక్షణమే రైతులకు రుణమాఫీ అమలు చేయడం ఈ కమిటీ చేసిన సూచనల్లో అత్యంత కీలకమైనవి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచడం, సేంద్రీయ వ్యవసాయాన్ని, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని చెప్పింది. ఇంత కీలకమైన ఈ సిఫార్సులకు మీడియాలో పెద్దగా ప్రాధాన్యత లభించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. గత నెల రెండవ తేదీన పంజాబ్-హర్యానా హైకోర్టుకు చెందిన రిటైర్డ్ న్యాయమూర్తి నవాబ్‌సింగ్ అధ్యక్షతన ఈ ఉన్నత స్థాయి కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. వ్యవసాయ రంగాన్ని అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా నివేదికను సమర్పించాలని ఈ కమిటీని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీం ఆదేశాల మేరకు పక్షం రోజుల్లోనే ప్రాథమిక పరిశీలనను పూర్తిచేసిన ఈ కమిటీ నవంబర్ 21వ తేదీన మధ్యంతర నివేదికను సమర్పించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన మూడు దశాబ్దాల దేశ వ్యాప్త నివేదికలు, గణాంకాలను ఈ కమిటీ పరిశీలించింది. పంజాబ్-హర్యానా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి రూపొందించిన ఈ నివేదికలో అనేక షాకింగ్ విషయాలను పేర్కొంది. ముప్పయి సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా నాలుగు లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ కమిటీ తేల్చింది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో డేటా ఆధారంగా ఈ నిర్ధారణకు కమిటీ వచ్చింది. ఇవి అధికారిక లెక్కలే కావడంతో వాస్తవంలో ఈ బలవన్మరణాలు మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వ్యవసాయం మీదనే ఆధారపడిన రైతులు రోజుకు 27 రూపాయలు మాత్రమే సంపాదిస్తున్నట్లు కమిటీ తేల్చింది. జాతీయ సర్వేతో పాటు నాబార్డు నివేదికలు, గ్రామీణ భారతంలోని వ్యవసాయ కమతాలు, పశుసంపదకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ రికార్డులను పరిశీలించి రైతుల ఆదాయంపై ఈ నిర్ధారణకు వచ్చిన కమిటీ 'ఇంత తక్కువ ఆదాయంతో జీవనాన్ని కొనసాగించడం అసాధ్యం. ఇదే వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది' అని పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం కార్మికుల్లో 46 శాతం మంది ఇప్పటికీ వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారని, ఆదాయంలో వారి వాటా కేవలం 15 శాతమేనని తెలిపింది. వ్యవసాయ కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులుగా ఉన్న వారు, జీతం లేకుండానే కుటుంబం తరపున రెక్కలు ముక్కలు చేసుకుంటున్న వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉందని కమిటీ పేర్కొనడం గమనార్హం. ఇది ఏదో రూపంలో కొనసాగుతున్న వెట్టిచాకిరీకి నిదర్శనం.మ సమస్యల పరిష్కారం కోసం సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతాంగం దేశ వ్యాప్త ఆందోళనకు తిరిగి సిద్ధమౌతున్న నేపథ్యంలో ఈ నివేదిక వెలువడటం ప్రాధాన్యత నంతరించుకుంది. కొన్ని సంవత్సరాలుగా రైతాంగం ఏదైతే చెబుతుందో దాదాపుగా అవే అంశాలు అంతే తీవ్రతతో ఈ నివేదికలోనూ కనిపించడం క్షేత్రస్థాయిలో నెలకొన్న దుస్థితికి దర్పణం పడుతోంది. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణం రైతుల సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించాలి.

# పోరాటమే ఊపిరిగా ముందుకు సాగుతా

మొదటి పేజీ తరువాయి

తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'పోరాటాలను, ఉద్యమాలను, త్యాగాలను.. ఆత్మబలిదానాలను, ఆకాంక్షలను, ఆశయాలను... అన్నింటినీ కలిపి వీలునామాగా రాసి... డిసెంబర్ 7, 2023 నాడు.. తెలంగాణ నా చేతుల్లో పెట్టింది. తెలంగాణ వారసత్వాన్ని సగర్వంగా... సమున్నతంగా ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను అప్పగించింది. ఆక్షణం నుంచి... జన సేవకుడిగా... ప్రజా సంక్షేమ శ్రామికుడిగా... మదిలో, విధిలో, నిర్ణయాల జడిలో... సకల జనహితమే పరమావధిగా... జాతి ఆత్మగౌరవమే ప్రాధాన్యతగా... సహచరుల సహకారంతో... జనహితుల ప్రోత్సాహంతో... విమర్శలను సహిస్తూ... విద్వేషాలను ఎదురిస్తూ... స్వేచ్ఛకు రెక్కలు తొడిగి... ప్రజాస్వామ్యానికి రెడ్ కార్పెట్ పరిచి... అవనిపై అగ్ర భాగాన ? తెలంగాణను నిలిపేందుకు... గొప్ప లక్ష్యాల వైపు నడుస్తూ...నాలుగు కోట్ల ఆశయాలను నడిపిస్తూ... నిరంతరం జ్వలించే.. ఈ మట్టి చైతన్యమే స్ఫూర్తిగా... విరామం ఎరుగక... విశ్రాంతి కోరక...ముందుకు సాగిపోతున్నాను. ఏడాది ప్రజాపాలనలో ఎంతో సంతృప్తి... సమస్త ప్రజల ఆకాంక్షలు సంపూర్ణంగా నెరవేర్చడమే నా సంప్రాప్తి' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు

# ప్రజాపాలన దినోత్సవాలు

మొదటి పేజీ తరువాయి

అనంతరం ఆహ్వాన పత్రిక ఇచ్చి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈనెల 9న జరిగే కార్యక్రమానికి తప్పకుండా రావాలంటూ పిలిచారు. ప్రజాపాలన విజయోత్సవాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, భారాస అధినేత కేసీఆర్‌ను ప్రభుత్వం ఆహ్వానించింది. హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను, దిల్‌కుషా అతిథిగృహంలో కిషన్‌రెడ్డిని కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానపత్రాలు అందజేశారు. అనంతరం ఎర్రవెల్లికి వెళ్లి మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్‌ను ఆహ్వానించారు. మంత్రి వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

# నిబంధనల ప్రకారం కోడెల పంపిణీ

మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో భక్తుల విన్నపాల మేరకు మొక్కుల రూపంలో భక్తులు సమర్పించిన కోడెల నిర్వహణ నిమిత్తం విధివిధానాలను రూపొందించేందుకు ఆరు నెలల క్రితం మే నెలలో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, వేములవాడ ఆలయ ఈవో కన్వీనర్ గా, పలువురు ఇతర సభ్యులతో ఏర్పాటు చేసిన కమిటి మార్గదర్శకాలను రూపొందించినట్లు మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ మేరకు జీవో విడుదల చేసిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ఈ మార్గదర్శకాల ప్రకారం పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, ఫోన్ నంబర్, సంబంధిత మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ధ్రువీకరణ పత్రం వుంటేనే పంపిణీ చేస్తున్నట్లు మంత్రి సురేఖ గుర్తు చేశారు. ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగా వుంటేనే ఒక రైతుకు రెండు కోడెల చొప్పున మాత్రమే ఇస్తున్న విషయాన్ని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కోడెల సంరక్షణ కోసం గోశాలలో సిసి ఫ్లోరింగ్, సరిపడా షెడ్లు, తాగునీటి వసతి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు మంత్రి సురేఖ వివరించారు. మూగజీవాల పై తమ ప్రభుత్వానికున్న శ్రద్ధ అటువంటిది అన్నారు. ఎంతో నిబద్ధతతో గోశాలల నిర్వహణ, గోవుల సంరక్షణను చేపడుతున్న పరిస్థితుల్లో కోడెలను అక్రమంగా విక్రయించారని వచ్చిన వదంతులను మంత్రి కొండా సురేఖ కొట్టి పారేశారు. సాధారణంగా తన వద్దకు వచ్చే దరఖాస్తులను పరిశీలించాలని సంబంధింత అధికారులకు సూచిస్తుంటామని, కోడెల పంపిణీకి సంబంధించి వచ్చిన దరఖాస్తులను అదే విధంగా పంపించామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. దేవస్థానం అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారమే రైతులకు కోడెలను పంపిణీ చేసారని మంత్రి పునరుద్ఘాటించారు. ఇందులో ఎలాంటి అవకతవకలు, అక్రమాలు జరగలేదని మంత్రి కొండా సురేఖ తేల్చి చెప్పారు. వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానంలోని ప్రతి కోడెకు శాశ్వతమైన ట్యాగ్ వుంటుందని, అటువంటి ట్యాగ్ లున్న కోడెలు ఎక్కడా పట్టుబడలేదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి నిజానిజాలను వెల్లడిస్తూ నిన్న వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఈవో స్పష్టతనిచ్చిన విషయాన్ని మంత్రి సురేఖ గుర్తు చేశారు. ప్రభుత్వం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నదని అవాస్తవ ప్రచారం చేస్తూ, సమాజంలో అశాంతిని సృష్టించే అసాంఘిక శక్తులను వెలికితీసి, చట్టపరంగా చర్యలు చేపడతామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

## కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను
# పోషించారా?

మొదటి పేజీ తరువాయి

ఈ ఏడాది కాలంలో కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష నేతగా తన పాత్రను పోషించారా? బీఆర్ఎస్ హయాంలో తమ ఎమ్మెల్యేలను లాక్కుంటే వెనుకడుగు వేయకుండా పోరాడామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గెలిస్తే ఉప్పొంగిపోవడం... ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉండి ఎంపీగా గెలిచానన్నారు. కానీ కేసీఆర్ ఒక్కసారి ఓడిపోతే కుంగిపోయి ఫాంహౌస్‌లోకి వెళ్లారని ఎద్దేవా చేశారు. నల్గొండలో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని, అలా చేస్తే తెలంగాణ ముందుకు ఎలా వెళుతుందని ప్రశ్నించారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు వేస్తామని... రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు లబ్‌డబ్ అంటూ కొట్టుకోవాలన్నారు. రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిర్ పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ ప్రక్షాళన చేస్తానంటే బీఆర్ఎస్ నాయకులు వద్దంటున్నారని, కానీ అనుభవం కలిగిన కేసీఆర్ ఈ అంశంపై తన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రక్షాళన వద్దంటే బొంద పెడతారని హెచ్చరించారు. బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు తాను ఒక్కటే మాట చెబుతున్నానని, మీరు మారాలని, ఆలోచన చేయాలని సూచించారు. ఆ దొంగల దోస్తీ చేస్తే... ఆ దొంగల మాటలు పట్టుకుంటే మీరు కూడా అలాగే తయారవుతారన్నారు. మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం కూడా పోతుందన్నారు. ఏడాది పాలనలోనే తాము రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, ప్రధాని మోదీ కానీ, కేసీఆర్ కానీ అలా చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతచారి నల్గొండ జిల్లాకు చెందిన

# కూటమికి సారథ్యం వహిస్తా

మొదటి పేజీ తరువాయి

బంగాల్‌లో వరుసగా 3సార్లు అధికారం చేపట్టినప్పటికీ దేశవ్యాప్తంగా టీఎంసీని విస్తరించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని గుర్తుచేసింది. బంగాల్‌ను దాటి పార్టీని విస్తరించలేని సీఎం జాతీయస్థాయి నాయకత్వ బాధ్యతలు చేపట్టి ఎలా రాణించగలరని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. అయితే దీదీ ప్రకటనను కూటమిలోని కీలక పార్టీలైన సమాజ్‌వాదీ పార్టీ, శివసేన ఉద్ధవ్ వర్గాలు సమర్థించాయి. కూటమి బాధ్యతలు మమతకు అప్పగించాలనే విషయంలో తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించాయి. బంగాల్‌లో బీజేపీని ఆమె ఒంటరిగా, ఎంతో సమర్థంగా నిలువరిస్తున్నారని ఎస్?పీ నేతలు ప్రశంసించారు. కూటమిలో మమతాబెనర్జీ ప్రధాన భాగస్వామి కావాలని కోరుకుంటున్నట్లు శివసేన ఉద్ధవ్ వర్గం నేత సంజయ్ రౌత్ తెలిపారు. త్వరలోనే మిత్రపక్షాలతో కలిసి కోల్‌కతాకు వెళ్లి దీదీతో భేటీ కానున్నట్లు చెప్పారు. ఇండియా కూటమి సమావేశం జరిగినప్పుడు ఈ విషయాన్ని ప్రస్తావించనున్నట్లు రౌత్ తెలిపారు.బంగాల్‌లో బీజేపీ అధికారం చేపట్టకుండా చేయటంలో మమత బెనర్జీ విజయవంతం అయ్యారని ఆ పార్టీకి చెందిన నాయకురాలు ప్రియాంక చతుర్వేది ప్రశంసించారు. బిహార్ మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్ కూటమికి నేతృత్వం వహించేందుకు సరైన నాయకుడవుతారని ఆర్?జేడీ అభిప్రాయపడింది. హరియాణా, మహారాష్ట్ర ఫలితాలపై కాంగ్రెస్ ఆత్మపరిశీలన చేసుకోవాలని సీపీఐ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. ఇండియా కూటమి సారథ్యం వహిస్తున్న ఆ పార్టీ మిత్రపక్షాలకు సరైన ప్రాతినిధ్యం ఇవ్వలేదని దుయ్యబట్టారు.

# దామరచర్లను ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు
## బీఆర్ఎస్ నాయకుల అరెస్టు

**నల్లగొండ, డిసెంబర్7 (తెలంగాణ వీణ):**

సీఎం రేవంత్ నల్లగొండ జిల్లా దామరచర్లలో నిర్మించిన యాదాద్రి విద్యుత్ కేంద్రంతోపాటు పలు ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. ఇప్పటికే దామరచర్లను పూర్తిగా ఆదీనంలోకి తీసుకున్న పోలీసులు జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేస్తున్నారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే అరెస్టుల పర్వం మొదలైంది. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, నకిరేకల్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, నల్లమోతు భాస్కర్ రావును హౌస్ అరెస్టు చేశారు. అదేవిధంగా నల్లగొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డితోపాటు పలువురు పట్టణ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. కనగల్ మాజీ ఎంపీపీ కరీం పాషా, తిప్పర్తి, మాడ్గులపల్లి మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులను అరెస్టు చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఇక మిర్యాలగూడ, నార్కట్‌పల్లి, చిట్యాల మండలాల్లో కూడా బీఆర్ఎస్ లీడర్లను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. దీంతో పోలీసుల తీరుపై బీఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారు. తామేం తప్పు చేశామని అరెస్టు చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

# నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం

**10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు**

**పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**కామారెడ్డి, డిసెంబర్7 (తెలంగాణ వీణ):**

నిజాంసాగర్ పర్యాటకానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్‌లో భాగంగా ప్రాజెక్టు ను సందర్శించారు. నిజాంసాగర్‌లో ప్రాచీన కట్టడాలైన గోల్‌బంగ్లా, గుల్‌గస్తె బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. నిజాంసాగర్ జాలాశాయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవెన్యూ శాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్టు సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, డ్యాం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం నిజాజంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వర ప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచినా చెక్కుచెదరలేదని అన్నారు. మూడు కాలాలు ఎప్పుడూ నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో (పీపీపీ) ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని వెల్లడించారు. నిజాంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్‌లో 10 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తిని పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్కతో చర్చించి, దీన్ని పూర్తిగా ఆధునీకరిస్తామని పేర్కొన్నారు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మ్యాకల కనకయ్య ముదిరాజ్

**తెలంగాణ వీణ,మర్కుక్:**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో గత వారం రోజుల క్రితం పెద్ద బోయిని పోచయ్య అనే వ్యక్తి యక్షిడెంట్ కారణంగా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు సిద్దిపేట్ జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాఅధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు,వారితో పాటు పెద్ద బోయిని ఎల్లం, నారని మదరి, చెక్కలి నర్సింలు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.






# మతసామరస్యాన్ని చాటిన ఖాదర్ అలీ.ఏడుగుల దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అల్పాహారం..

**తెలంగాణ వీణ/తార్నాక:**

మానికేశ్వర్ నగర్ కు చెందిన మిస్కిన్ బైతుల్ మాల్ ట్రస్ట్ చైర్మన్ అహ్మద్ హుస్సేన్ ఖాద్రి మతసామరస్యాన్ని చాటారు. మానికేశ్వర్ నగర్ లోని ఏడుగుల దేవాలయంలో అయ్యప్ప స్వాములకు అల్పాహారం అందజేశారు. వారితో కలిసి అయ్యప్ప పూజలో పాల్గొన్నారు, అల్పాహారం ఆరగించారు. ఈ సందర్భంగా ఖాదర్ అలీ మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా ఈ విధంగా అయ్యప్ప స్వాములకు ప్రతి ఏటా అన్నదానం, అల్పాహారం వంటి అందజేత కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మనుషులందరూ ఒకటేనని అందరూ సోదర భావంతో ఉండాలన్నదే తమ ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెవెన్ టెంపుల్స్ చైర్మన్ గండికోట విజయకుమార్ , గురు స్వాములు ఆనంద్, సహదేవ్ రవితేజ , దాదాపు 60 మంది స్వాములు పాల్గొన్నారు








# కామ్రేడ్ బాలమల్లేశ్, పోటు ప్రసాద్ ల మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు

## – అమరుల ఆశయ సాధన కోసం కృషి చేద్దాం

**తెలంగాణవీణ , కాప్రా :**

కామ్రేడ్ బాలమల్లేశ్, పోటు ప్రసాద్ ల మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటని, అమరుల ఆశయ సాధన కోసం కృషి చేద్దామని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమాఖ్య, అఖిల భారత విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల కాలంలో అకాల మరణం పొందిన కామ్రేడ్ బాలమల్లేష్, కామ్రేడ్ పోటు ప్రసాద్ ల సంస్మరణ సభ ను హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ లో %ూ౯ఖీ% వై రాష్ట్ర అధ్యక్షుడు వలి ఉల్లా ఖాద్రీ, %ూ×ూఖీ% రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రాంతి కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా మాట్లాడుతూ బాలమల్లేశ్, పోటు ప్రసాద్ లు కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాల కోసం నిర్విరామంగా కృషి చేసిన గొప్ప నేతలు అని వారు కొనియాడారు. విద్యార్థి దశ నుండే ప్రజా సమస్యల పరిష్కారానికై అవిరాళంగా కృషి చేశారని అన్నారు.ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి,శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావులి మాట్లాడుతూ బాలమల్లేశ్, పోటు ప్రసాద్ లు క్రమశిక్షణ కలిగిన నాయకులని వారు కొనియాడారు.వారు ఇరువురు సమాజంలోని ప్రజల కోసం నిస్వార్థంగా పాటుపడి ఆ దశలోనే సమాజానికి అంకితమయ్యారని అన్నారు.కమ్యూనిస్ట్ పార్టీని పటిష్టపరిచేందుకు ప్రచార ఆర్భాటాల్లో ముందు వరుసలో ఉండే వారని వారు అన్నారు. సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ మాట్లాడుతూ సమాజం కోసం పోరాడి మరణించిన వారిని గౌరవించుకునే గొప్ప సంస్కృతి కేవలం కమ్యూనిస్టు లకు మాత్రమే ఉందని, ఆ గౌరవం నేడు బాలమల్లేష్, పోటు ప్రసాద్ ల సంస్మరణ సభలో కనిపించిందని అన్నారు. ఈ సంస్మరణ సభకు %ూ౯ఖీ% రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, %ూ౯ఖీ% రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, %ూ×ూఖీ% రాష్ట్ర కార్యదర్శి పి.లక్ష్మణ్, %ూ౯ఖీ% రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, శ్రీమాన్, %ూ×ూఖీ% రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ గ్యారా నరేష్, నాగజ్యోతి, రెహ్మాన్, లతో పాటు మాజీ విద్యార్థి, యువజన సంఘాలలో పనిచేసిన నాయకులు ఆలేటి యాదగిరి, గుర్రం రాజశేఖర్ రెడ్డి లతో పాటు వివిధ జిల్లాల విద్యార్థి,యువజన సంఘాల నేతలు సల్మాన్ బేగ్ , బాలకృష్ణ,మహమూద్, కళ్యాణ్, అనీల్ కుమార్, మహేష్, శివ కుమార్, మస్క





సుధీర్, అన్వర్, వంశీ, అరుణ్, వినోద్ పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తాము కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**

కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన విజయోత్సవాలు కూకట్పల్లి నియోజకవర్గంలో అంబరాన్నంటాయి, ఈ కార్యక్రమం స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో గొప్ప ఉత్సాహాన్ని నింపింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా పార్టీ ఆదేశాల మేరకు, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు శనివారం నియోజకవర్గ పరిధిలోని కెపిహెచ్బి కాలనీ, బాలాజీ నగర్ లో పెద్ద ఎత్తున కార్యకర్తలు విజయోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు, కేక్ కట్ చేసి నినాదాలతో హోరెత్తించారు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , నియోజకవర్గ కోఆర్డినేటర్ కల్వ సుజాత, నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత సంవత్సరం కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఉద్బోధించారు. గత పది ఏళ్ల టిఆర్ఎస్ పాలను వారు తూర్పారబట్టారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్ప రాష్ట్రంగా కేసీఆర్ తయారు చేశారని ధ్వజమెత్తారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను సీఎం రేవంత్ రెడ్డి నెరవేరుస్తారని వారు హామీ ఇచ్చారు, కాంగ్రెస్ ప్రజా పాలన ప్రజామోదం మేరకు కొనసాగుతుందన్నారు,

ఈ కార్యక్రమంలో నాయకులు





సత్యం శ్రీరంగం, శేరి సతీష్ రెడ్డి,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, వేణు, సాధు ప్రతాప్ రెడ్డి, సంజీవరావు, గంధం రాజు ,కొప్పిశెట్టి దినేష్ కుమార్, మైఖేల్ , గోపిశెట్టి రఘు , కృష్ణ రాజ్ పుత్ మహిళా అధ్యక్షులు, కార్యకర్తలు, యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ పోచంపల్లి రోడ్డు ప్రమాదం

## ఐదుగురు యువకులు జలసమాధి

**భువనగిరి, డిసెంబర్7 (తెలంగాణ వీణ):**

చెరువులోకి కారు దూసుకెళ్లడంతో ఐదుగురు యువకులు మృతి చెందిన సంఘటన భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. మరొకరు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికి తీశారు. మృతులను వంశీగౌడ్, దినేశ్, హర్ష, బాలు, వినయ్‌గౌడ్‌గా గుర్తించారు. వారంతా 22 నుంచి 25 ఏండ్ల మధ్య వయస్కులేనని వెల్లడించారు. ప్రమాద సమయంలో కారులో ఆరుగురు ఉన్నారని తెలిపారు. మణికంఠ అనే యువకుడు క్షేమంగా ఉన్నాడని పేర్కొన్నారు. వారంతా హైదరాబాద్ హయత్‌నగర్ ఆర్టీసీ కాలనీకి చెందినవారని తెలిపారు. ఎల్బీనగర్ నుంచి పోచంపల్లి వెళుతుండగా జలాల్‌పూర్ వద్ద ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు వద్ద అదుపుతప్పిన కారు చెరువులోకి దూసుకెళ్లిందన్నారు. మృతదేహాలను భువనగిరి దవాఖానకు తరలించారు. వంశీ డ్రైవింగ్ చేస్తున్నాడని, ఉదయం 4.30 గంటలకు ప్రమాదం జరిగిందని మణికంఠ వెల్లడించారు. ప్రమాద సమయంలో కారు వేగంగా ఉందని, కారు రెండు పల్టీలు కొట్టి చెరువులో పడిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# హయత్‌నగర్‌లో అంబులెన్స్ చోరీ

**హైదరాబాద్, డిసెంబర్7 (తెలంగాణ వీణ):**

హైదరాబాద్ శివార్లలోని హయత్‌నగర్‌లో 108 అంబులెన్స్ చోరీ చేసి ఓ దొంగ హల్‌చల్ చేశాడు. హయత్‌నగర్‌లోని ఓ దవాఖాన వద్ద ఆపి ఉన్న 108 అంబులెన్స్‌ను చోరీ చేసి పరారయ్యాడో దొంగ. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. దీంతో అంబులెన్స్ సైరన్ మోగిస్తూ అతివేగంతో విజయవాడ వైపు పరారయ్యాడు. ఈ క్రమంలో చిట్యాల వద్ద పట్టుకునేందుకు ప్రయత్నించగా ఏఎస్ జాన్ రెడ్డి వ్యక్తిని ఢీకొట్టి పారిపోయాడు. అనంతరం కేతేపల్లి మండలం కోర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద గేటును ఢీకొట్టి వేగంగా దూసుకెళ్లాడు. అయితే సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద రోడ్డుపై లారీలు అడ్డంగా పెట్టిన పోలీసులు.. చివరికి దొంగను పట్టుకున్నారు. నిందితుడిపై గతంలో పలు చోరీ కేసులు ఉన్నట్టు గుర్తించారు. కాగా, జాన్‌రెడ్డి తీవ్రంగా గాయపడటంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు.





తెలంగాణ వీణ

హైదరాబాద్

# జైలు అదాలత్ లో 45 కేసుల పరిష్కారం...

## 25 మందికి ఖైదీలకు విముక్తి...

**తెలంగాణవీణ, కాప్రా**

చర్లపల్లి కేంద్ర కారాగారంలో శనివారం నిర్వహించిన జైలు అదాలత్ లో 45 కేసలకు పరిష్కరం లభించింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా న్యాయస్థానాలలో ఉన్న 45 కేసులలో పరిష్కారం చూపెడుతూ 26 మంది ఖైదీలకు విముక్తి కలిగించారు. కార్యక్రమంలో సెకండ్ అడిషనల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జె. ప్రశాంతి, నైన్త్ అడిషనల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ మేడ్చల్ ఆర్. దిలీప్ కుమార్ నాయక్ కారాగారం పర్యవేక్షణ అధికారి జి. రామచంద్రం , ఉప పర్యవేక్షణ అధికారులు జైలు సిబ్బంది పాల్గొన్నారు.




# బీజేపీ బహిరంగ సభకు భారీగా తరలివెళ్ళిన బీజేపీ పార్టీ శ్రేణులు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

6 అబద్ధాలు... 66 మోసాలు కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలను ఎండగడుతూ, బిజెపి సరూర్ నగర్ స్టేడియంలో భారీ బహిరంగ సభకు తార్నాక డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లిన బీజేపీ నాయకులు డివిజన్ అధ్యక్షుడు రామువర్మ, ప్రకాష్ గౌడ్, అనిత, భిక్షపతి యాదవ, అనూష, సరోజ, సుధారాణి, వేణు, కృష్ణ మూర్తి, విక్రమ్, గోవర్ధన్, ఎస్సి మోర్చా అధ్యక్షుడు కరుణాకర్, ఉపేందర్ యాదవ్, ఈశ్వరయ్యా, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలి... ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి

**తెలంగాణ వీణ/నాచారం:**

విద్యార్థులకు విద్యతోపాటు నైతిక విలువలు బోధించాలని.ం ప్రైవేటు కార్పోరేటు పాఠశాలలు ధనార్జనే ధ్వేయంగా కాకుండా ఉన్నత విలువలతో కూడిన విద్యావ్యాప్తికి చిత్తశు ద్ధితో కృష చేయాలని మేడపల్లి ఇన్స్పెక్టర్ గోవిందరెడ్డి సూచించారు. శుభోధయ కాలనిలోని అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ లో శనివారం స్పోర్ట్స్ డే వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులు వివిధ రకాల ఆటలలో ప్రతిభ కనబరిచి బహుమతులు గెలుపొందారు. ముఖ్య అతిథి విచ్చేసిన ఇన్స్పెక్టర్ గోవింద రెడ్డి మాట్లాడుతూ... పిల్లలకు చదువుతో పాటు ఆటలు శారీరక, మానసిక దృఢత్వన్ని క్రమశిక్షణను ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం లో స్కూల్ రీజనల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి,డైరెక్టర్ కౌశిక్ రెడ్డి,ప్రిన్సిపాల్ సరిత విలియమ్స్, నీలిమాదేవి, రీజనల్ ఆఫీస్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.






# శ్రీ వాస్తవ కన్నె స్వామి ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప పడి పూజ

**తెలంగాణ వీణ, హైదరాబాద్ డిసెంబర్ 7**

లాలా పేట్ లక్ష్మి నగర్ లో శ్రీ వాస్తవ (విక్కీ) కన్నెస్వామి నివాసంలో ఘనంగా అయ్యప్ప పడి పూజ నిర్వహించారు. రాము గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడి పూజలో రమేష్ గుప్తా గురుస్వామి పాడిన అయ్యప్ప భజన పాటలకు భక్తులు మంత్రముగ్ధులయ్యారు. కన్నె స్వామీ పాటకు అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన స్వాములు లయబద్ధంగా ఆడి పాడారు. పూజ అనంతరం భక్తులందరికి అన్న ప్రసాదం అందజేశారు. పడిపూజలో గురుస్వాములు శ్రీనివాస్ గౌడ్, బొట్టు వెంకటేష్ ముదిరాజ్, శ్రీనివాస్, దర్శన్, కుటుంబ సభ్యులు దుర్గ, మురళీకృష్ణ, డా. సింధు, దేవి తో పాటు బంధుమిత్రులు పాల్గొన్నారు.




# ఆర్టీసీ పికప్ వ్యాన్ సేవలు....

**తెలంగాణవీణ , కాప్రా**

దూర ప్రాంత ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. హైదరాబాద్‌లో ఆర్టీసీ పికప్ వ్యాన్‌ల సేవలను అమల్లోకి వచ్చాయి. తొలి విడతలో ఈసీఐఎల్- ఎల్బీనగర్ మధ్య ఉన్న ప్రాంతాల నుంచి పికప్ వ్యాన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. దూరప్రాంత ప్రయాణికుల కోసం ఆర్టీసీ ఈ పికప్ వ్యాన్‌లను తీసుకొచ్చింది. విజయవాడ, విశాఖ, కాకినాడ, తిరుపతి,ఒంగోలు,నెల్లూరు, కందుకూరు వెళ్లేవారి కోసం ఈ పికప్ వ్యాన్‌లు ఏర్పాటు చేశారు. కాప్రా మున్సిపల్ కాంప్లెక్, మౌలాలీ హెచ్‌బీ కాలనీ,మల్లాపూర్,హెచ్‌ఎంటీ నగర్, నాచారం,హబ్సిగూడ, ఉప్పల్ మెట్రో స్టేషన్, నాగోల్, సుప్రజ ఆస్పత్రి, ఎల్బీనగర్ ఎల్‌పీటీ మార్కెట్ నుంచి పికప్ వ్యాన్‌లు అందుబాటులో ఉంటాయి.మరిన్ని వివరాలకు 040-69440000, 040-23450033 నంబర్లను సంప్రదించాలని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

# కాలనీ సమస్యలను పరిష్కరించండి

**తెలంగాణ వీణ/నాచారం:**

ద్వారకా నగర్ కాలనీ ఫేస్ వన్ లో సమస్యల గురించి నూతనంగా ఎన్నికైనటువంటి కమిటీ, స్థానిక వాటర్ బోర్డు ఏఈ మరియు ఎలక్ట్రిసిటీ బోర్డ్ ఏఈ లను కలిసి కాలనీలో ఉన్నటువంటి వాటర్ సమస్య, త్రీఫేస్ పవర్ సప్లై, లో వోల్టేజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వినతిపత్రం అందజేయడం జరిగింది. అధికారులు సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ శేఖర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ భరత్, జనరల్ సెక్రెటరీ తోట శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ వంశీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అనిల్, శ్రావణ్, సభ్యులు రమేష్ పాల్గొనడం జరిగింది.





# మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా 5214 ఓట్ల మెజారిటీ తో గెలుపు

**తెలంగాణ వీణ, నాచారం..**




ఇటీవలే యూత్ కాంగ్రెస్ పదవి కోసం జరిగిన తీవ్ర పోటీలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నాచారం కు చెందిన నిఖిల్ సాయి మొత్తం 11198 ఓట్లు సాధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నాకు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదలు తెలియజేస్తున్నానని అన్నారు, నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ పదివిని సరైన పద్ధతిలో చేస్తాను , మేడ్చల్ మల్కాజిగిరి లో యువతకు ఎటువంటి సహాయం కావాలన్నా నావంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. తెలంగాణలోనే ప్రధాన కార్యదర్శి పోటీలో మొదటి స్థానం లో ఉన్నని ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు ...

# దిమాస్టర్ మైండ్స్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ సందడి...

## పౌష్టికాహారంపై విద్యార్థులకు అవగాహన....

**తెలంగాణవీణ, హైదరాబాద్**






విద్యార్థులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించేందుకు 'ఫుడ్ పెస్టివల్' పేరుతో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టామని పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ . అనురాధ తెలిపారు. పాఠశాల అంటే నిత్యం పుస్తకాలతో కుస్తీలు పట్టడమే కాకుండా పలు అంశాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శనివారం యాప్రాల్ ది మాస్టర్ మైండ్స్ పాఠశాలలో పౌష్టికాహారంపట్ల అవగాహన కల్పించేందుకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి విద్యార్థుల్లో పౌష్టికాహార విలువలను, ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన పెంపోందించేందుకు ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. పలు రకాల రుచికరమైర ఆహార పదార్థాలతో చిన్నారులను మైమరపించారు. నోరూరించే వంటలను రుచిచూపించారు. చిన్నారులు జింక్ ఫుడ్ పట్ల అప్రమత్తంగా ఉండేందుకు ఆరోగ్యంపట్ల అవగాహన కల్పించేందుకే ఫుడ్ పెస్టివల్ నిర్వహించామన్నారు. పాఠశాల చైర్మన్ రాజు సంఘని, డైరెక్టర్ యాదగిరి, జగనాథ్, ల ఆధ్వర్యంలో పాఠశాలలో వినూత్న కార్యక్రమాలను నిర్వహించి నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చిన్ననాటి నుంచే వారిలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు పలు అంశాలపై అవగాహన పెంపోందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో చిన్నారులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు ఉత్సహాంగా పాల్గొన్నారు. చిన్నారులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు.



# జంపాల రాజేష్ కు ఓయూ డాక్టరేట్ ప్రధానం

**తెలంగాణ వీణ, ఓయూ:**



ఫణిగిరి గ్రామం నాగారం మండలం సూర్యాపేట జిల్లా కు చెందిన జంపాల రాజేష్ న్యాయ శాస్త్ర విభాగంలో లీగల్ ఇష్యూస్ రిలేటింగ్ టు బ్యాక్వర్డ్ క్లాసెస్ ఇన్ ఇండియా : స్పెషల్ రిఫరెన్స్ టు తెలంగాణ రాష్ట్రంలి " ఆ అనే విషయంపై విశ్రాంత ఆచార్య రామారావు పర్యవేక్షణలో ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా బడుగు సామాజిక వర్గాలకు న్యాయం ఏ విధంగా అందించాలి అనే విషయంపై పరిశోధన గ్రంథం ఉపయోగపడుతుందని... బిసి పోరాట నాయకులు ఆర్ కృష్ణయ్య తెలిపారు. అదేవిధంగా ఈ పరిశోధనగ్రంథం ఒక మోడల్ గా వివిధ రాష్ట్రాలకు ఉపయోగపడుతుందని ప్రశంసించారు. భవిష్యత్తులో ఇలాంటి పరిశోధనలు జంపాల రాజేష్ చేయాలని సామాజిక స్పృహ ఉన్న జంపాల రాజేష్ భవిష్యత్లో బహుజన సామాజిక వర్గాలకు సాహయ సహకారలందించాలని న్యాయ శాస్త్ర విభాగం చెందిన ప్రొఫెసర్లు సహచర రీసెర్చ్ స్కాలర్స్ కోరారు..

# ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వామి దర్శనానికి శబరిమలై యాత్రకు స్వాములు..

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక నుండి ఇరుముడి కట్టుకొని అయ్యప్ప స్వామి దర్శనానికి శబరిమలై బయలుదేరిన బిజెపి జిల్లా కార్యదర్శి మల్లికంటి వీరన్న మల్లికంటి మణికంఠ అయ్యప్ప టెంపుల్ కు వచ్చి ఇరుముడి సెలబ్రేషన్ లో పాల్గొన్న నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు సురేష్ గౌడ్ అసెంబ్లీ కో కన్వీనర్ రాజేష్ నాయర్ బీజేవైఎం నాయకులు మని చరణ్రాజ్ మురళి రాజేష్ శ్రీనివాస్ లడ్డు స్వామిఅశోక్ యాదగిరి చందు మల్లీ కంటి మహేష్ ఆటో మల్లయ్య రాజు నరేష్ వెంకన్న రమాదేవి రేణుక దేవేంద్ర విబిట్ కాలేజీ స్టూడెంట్స్ పాల్గొన్నారు



# డిసిసి జాయింట్ సెక్రటరీగా ఎరగడిల్ల నరసింహ...

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక మునిసిపల్ డివిజన్ మానికేశ్వర్ నగర్ కు చెందిన ఎరగడిల్ల నరసింహ సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీగా నియమితులైనారు. ఈ మేరకు దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని రాజ్యసభ సభ్యులు, డిసిసి అధ్యక్షులు ఏం అనిల్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ డిసిసి జాయింట్ సెక్రటరీగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకులకు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సికింద్రాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస్, మాజీ వార్డు మెంబర్ వి లాజరస్ జి వెంకటేష్, ఆలకుంట లింగయ్య, అశోక్, వరికుప్పల రవి తదితరులు ఉన్నారు.



# డిసిసి సెక్రెటరీగా సందిరి అశోక్..

**తెలంగాణ వీణ/తార్నాక:**

తార్నాక మునిసిపల్ డివిజన్ మానికేశ్వర్ నగర్ కు చెందిన సందిరి అశోక్ సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా నియమితులైనారు. ఈ మేరకు దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని రాజ్యసభ సభ్యులు, డిసిసి అధ్యక్షులు ఏం అనిల్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ డిసిసి సెక్రటరీగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకులకు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సికింద్రాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల శ్రీనివాస్, మాజీ వార్డు మెంబర్ వి లాజరస్ జి వెంకటేష్, ఆలకుంట లింగయ్య, అశోక్, వరికుప్పల రవి తదితరులు ఉన్నారు.



# తెలంగాణ కల సోనియమ్మ వల్లే సాకారం....

## సోనియమ్మ ఆశయాలకు అనుగుణంగా రేవంత్ రెడ్డి పయనం

## - పొన్నం ప్రభాకర్

## మదర్ ఆఫ్ ద సాయిల్ (తెలంగాణ తల్లి) పుస్తకం ఆవిష్కరించిన మంత్రి...

**తెలంగాణవీణ, హైదరాబాద్ :**

అసాధ్యం అనుకున్న తెలంగాణ ప్రజల ఆరు దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష కేవలం సోనియా గాంధీ దృఢ నిశ్చయం, త్యాగ నిరతి వల్లే సాధ్యమయ్యిందని రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు.

తెలంగాణ రాష్ట్రం సాధనలో సోనియా గాంధీ అమూల్యమైన పాత్రను ప్రతిబింబిస్తూ సీనియర్ జర్నలిస్ట్ పురుషోత్తం నారగౌని రాసిన "మదర్ ఆఫ్ ది సాయిల్" పుస్తకాన్ని పొన్నం ప్రభాకర్ గౌడ్ నేడు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సోనియా గాంధీని "తెలంగాణ దేవత" అని కొనియాడారు. "తెలంగాణ కోసం ఆమె చూపిన సంకల్పం, పట్టుదల అనన్యమైనవి. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షలను సాకారం చేసేందుకు సోనియా గాంధీ చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది," అని ఆయన పేర్కొన్నారు. "తెలంగాణ రాష్ట్రం కోసం సాగిన ప్రతి పోరాటంలో మన ఆవేదన, ఆశల కోసం సోనియా గాంధీ అందించిన మద్దతు వెలకట్టలేనిది," అని అన్నారు. ఉద్యమ సమయంలో ఎదురైన సవాళ్లను, ప్రజల ఆవేదనను, పార్టీగా తీసుకున్న నిర్ణయాలను వివరిస్తూ, పొన్నం ప్రభాకర్ ఉద్యమ కాలంలో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. "తెలంగాణ ప్రజల ఆశయాలను సాకారం చేయడానికి సోనియా గాంధీ చూపించిన పట్టుదల తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. కాంగ్రెస్ పార్టీ త్యాగం మరియు సోనియా గాంధీ నాయకత్వంవల్లే రాష్ట్ర కల సాకారం అయ్యిందన్నారు "తెలంగాణ రాష్ట్రం సాధించడంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని ఎప్పటికీ మరచిపోలేము. సోనియా గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసమే అధికారం కోల్పోయినా వెనక్కి తగ్గలేదు," అని ఆయన అన్నారు.




అలాగే సోనియా గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ, తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించడంలో సీఎం రేవంత్ రెడ్డి కీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు . "సోనియమ్మ కలల రాష్ట్రాన్ని ఇప్పుడు రేవంత్ రెడ్డి గారు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. ప్రాజెక్టులు, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, మహిళా సాధికారతపై దృష్టిపెట్టి సోనియా ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నారు," అని పొన్నం ప్రభాకర్ అన్నారు. రచయిత సీనియర్ జర్నలిస్ట్ పురుషోత్తం నారగౌని తన "మదర్ ఆఫ్ ది సాయిల్" పుస్తకం గురించి మాట్లాడుతూ, ఇది సోనియా గాంధీకి మాత్రమే కాకుండా, కోట్లాది మంది తెలంగాణ ప్రజల కలలు, ఆశయాలకు అంకితమని చెప్పారు. ఈ పుస్తకానికి పరిశోధనతో పాటు సున్నితమైన రచనా శైలి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కళ్యాణం అభిషేకం లో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్..

**తెలంగాణ వీణ / కంటోన్మెంట్**

శ్రీ సుబ్రహ్మణ్య షష్టి పర్వదినం సందర్భంగా కంటోన్మెంట్ లో ని మారేడ్‌పల్లి లోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగదేవత ఆలయాన్ని శనివారం సందర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీగణేష్. ఆలయంలో జరిగిన స్వామి వారి అలంకరణ, అభిషేకం, యాగం , కళ్యాణం (వల్లీ సేవ) లో పాల్గొన్నారు. ఆ తర్వాత కంటోన్మెంట్ పరిధిలోని ఏడో వార్డు లోని తిరుమలగిరి లోని నాగదేవత ఆలయాన్ని ఎమ్మెల్యే శ్రీగణేష్ దర్శించుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



# బీజేపీ బహిరంగ సభకు నాచారం డివిజన్ నుండి భారీగా తరలివెళ్ళిన బీజేపీ శ్రేణులు..

## అబద్ధపు గ్యారంటీలు, హామీలతో ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదిద్దాం..

## మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్..

**తెలంగాణ వీణ/నాచారం:**

6 అబద్ధాలు.. 66 మోసాలు..కాంగ్రెస్ ఏడాది పాలన వైఫల్యాలపై.. బిజెపి బహిరంగ సభ సరూర్నగర్ స్టేడియం లో ముఖ్య అతిథి జేపీ నడ్డా సమక్షంలో సభకు బిజెపి నాచారం డీజల్ నుంచి పెద్ద ఎత్తున బయలుదేరిన నాయకులు కార్యకర్తలు అబద్ధపు గ్యారంటీలు, హామీలతో ప్రజలకు వెన్నుపోటు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదిద్దాం..

కార్యక్రమంలోఅధ్యక్షుడు మల్కా ప్రకాష్, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, డివిజన్ ప్రధాన కార్యదర్శిలు కొమ్మ గల్ల నవీన్ కుమార్, బొల్లం చంద్రమౌళి,శ్రీధర్రెడ్డి, రవికాంత్,రాజిరెడ్డి,గోపి,శేఖర్ గుప్తా,శ్రీనివాస్ యాదవ్,ప్రతాపరెడ్డి, రమేష్, బాల్రాజ్, చారి, డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల వాణి, లావణ్య,రజియామరియు ఇతర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# తెలంగాణ పునర్నిర్మాణానికి పునాది - బొంతు శ్రీదేవి

## ప్రజా ప్రభుత్వ పాలనకు ఏడాది...

**తెలంగాణవీణ , కాప్రా**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందనీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుతు, 500 లకు గ్యాస్ సిలిండర్,ఆరోగ్య శ్రీ, రైతు రుణమాఫీ ఇచ్చిందన్నారు. మూసీ సుందరీకరణ,నూతన పరిశ్రమల నెలకొల్పడానికి సులువు మార్గాలు,చెరువుల పరిరక్షణ అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుసీతారాం రెడ్డి, సింగిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభు గౌడ్, బత్తుల శ్రీకాంత్, ఆనంద్ రాజ్ గౌడ్, గోపాల్ యాదవ్, క్రాంతి వెంకట్ గౌడ్, లింగం నాయక్, రాజు గౌడ్, భానుచందర్, వెంకట్ రెడ్డి బొడిగే శివ గౌడ్,లక్ష్మయ్య,సమ్మయ్య, భువనగిరి శివ గౌడ్, భాను, కరీం, ముత్యాలు, శీను, నజీర్, నర్సి రెడ్డి, రమ, నవనీత రెడ్డి, సంధ్య,వర లక్ష్మి, నిర్మల తదితరులు పాల్గొన్నారు

# నా ల్యాప్‌టాప్, ఫోన్లు పదేపదే హ్యాక్ అవుతున్నాయ్ : పిట్రోడా

**న్యూఢిల్లీ, డిసెంబర్7 (తెలంగాణ వీణ):**

గత కొన్ని వారాలుగా తన ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్, సర్వర్‌లు పదేపదే హ్యాక్ అవుతున్నాయని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అధ్యక్షుడు శామ్ పిట్రోడా తెలిపారు. అంతటితో ఆగని హ్యాకర్లు తనపై బెదిరింపులకు పాల్పడుతున్నట్లు చెప్పారు. క్రిప్టోకరెన్సీ రూపంలో వేల డాలర్లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. 'గత కొన్ని వారాలుగా నా ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్, సర్వర్‌లు పదేపదే హ్యాక్ అవుతున్నాయి. హ్యాకర్లు క్రిప్టోకరెన్సీ రూపంలో పది వేల డాలర్లు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. అడిగిన మొత్తం చెల్లించకపోతే నా ప్రతిష్ఠను దెబ్బతీస్తామని హెచ్చరించారు' అని పిట్రోడా తెలిపారు. తెలియని మొబైల్ నెంబర్, మెయిల్ నుంచి తన పేరుతో ఎలాంటి మెసేజ్‌లు వచ్చినా వాటిని ఓపెన్ చేయొద్దని, వాటికి స్పందించొద్దని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# స్కూల్ బాత్‌రూంలో యాసిడ్?

## రక్తపు వాంతులు చేసుకున్న విద్యార్థులు

## చింతల్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో ఘటన

**హైదరాబాద్,డిసెంబర్7(తెలంగాణ వీణ):**

హైదరాబాద్? నగరంలోని చింతల్?లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మూడో అంతస్తులో ఉన్న బాత్?రూంలో కిందపడిన యాసిడ్? బాటిల్? ఘాటు వాసన రావడంతో విద్యార్థులు రక్తపు వాంతులు చేసుకున్నారు. తల్లిదండ్రులకు తెలియకుండా విద్యార్థులను స్కూల్? యాజమాన్యం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించింది. సకాలంలో స్పందించి వైద్యం అందించడంతో విద్యార్థులు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియడంతో పాఠశాల ముందు వారు ఆందోళనకు దిగారు. ఈ ఘటనతో హుటాహుటిన పాఠశాలలో ఉన్న విద్యార్థులను శ్రీ చైతన్య యాజమాన్యం ఇంటికి పంపించింది. 40 నుంచి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతానికి పల్స్ ఆసుపత్రిలో కొందరు విద్యార్థులు చికిత్స పొందుతున్నారు. మరికొంద మంది విద్యార్థులను ప్రాణాధార ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. పాఠశాల ముందు ఏబీవీపీ విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు.విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం, కుత్బుల్లాపూర్?లోని చింతల్? శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పాఠశాల భవనం మూడో అంతస్తులో 7,8 తరగతుల విద్యార్థులు తరగతి గదిలో చదువుకుంటున్నారు. అదే సమయంలో బాత్? రూం శుభ్రం చేసేందుకు వాడే యాసిడ్? బాటిల్?తో క్లాస్? రూమ్? గోడలు శుభ్రం చేయడంతో ఘాటైన వాసనలు చెలరేగి, శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారింది. దాదాపు 40 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఘాటైన వాసన తట్టుకోలేక కొందరు విద్యార్థులు రక్తంతో వాంతులు చేసుకున్నారు.తల్లిదండ్రులకు కనీస సమాచారం ఇవ్వకుండా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఆసుపత్రికి తరలించారు. కొందరు తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, తమ పిల్లలకు ఇంత ఇబ్బంది కలుగుతున్నా, కనీసం సమాచారం ఇవ్వకపోగా జరిగిన విషయాన్ని దాచిపెట్టి ప్రిన్సిపల్? ఏం కాలేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల కలయిక

**తెలంగాణ వీణ న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు అపూర్వ కలయిక జరిగింది. పూర్వ విద్యార్థి కొండం రామచందర్ రెడ్డి కుమార్తె వివాహ మహోత్సవానికి, పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ ఎంపిటిసి దేవేందర్, మెరుగు నర్సింహులు, వంగ శ్రీనివాస్ గౌడ్, పార్వతి హరికృష్ణ, కనమేని శ్రీనివాస్ రెడ్డి, బొంపెల్లి శ్రీనివాస్ గౌడ్, ముద్దం రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓయూలోఅంబేద్కర్ గారి వర్ధంతి.. మానవ హక్కుల దినోత్సవం.

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీలో మానవ హక్కుల దినోత్సవం మరియు అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఈ దేశంలో ఉన్న దళితులు ఆదివాసీలు బహుజనలకు ఆ సమాన హక్కులు సమన్యాయము. ఓయూ జేఏసీ నాయకులు గడ్డం అశోక్ కుమార్ ఆద్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన శ్రేష్ఠమైన ప్రొఫెసర్ డా.గ్లోబల్ పీస్ యొక్క ప్రపంచ ప్రఖ్యాత గ్లోబల్ లీడర్ మరియు ది అమెరికన్ యూనివర్శిటీ యూఎస్ఏ, యునైటెడ్ నేషన్స్ యూనివర్శిటీ ఫర్ గ్లోబల్ పీస్ యూఎస్ యొక్క ఛైర్మన్ %ఛ% చీఫ్ రెక్టర్, యునైటెడ్ నేషన్ జిడిఒ మరియు యునైటెడ్ నేషన్ డబ్ల్యూపీఏ %భౌూా% యొక్క చీఫ్ అంబాసిడర్ మరియు ది స్థానిక అమెరికన్ గవర్నమెంట్ స్టేట్ మినిస్టర్ మధు క్రిషన్ యునైటెడ్జనో ఫస్ట్ నేషన్ హాజరై ప్రసంగించారు. మానవ హక్కులు పరిరక్షించాలని డాక్టర్ మధుకిషన్ పేర్కొన్నారు. అదేవిధంగా ఈ దేశంలో



ఉన్న దళితులు ఆదివాసీలు బహుజనులు దళిత క్రిస్టియన్లు మైనారిటీలకు సమాన హక్కులు కల్పించాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ నతనీయులు,ప్రొఫెసర్ సత్యాన్ని రిటైర్డ్ ప్రొఫెసర్ సత్యనారాయణ ప్రొఫెసర్ డిజి ఐఆర్ఎస్ పాల్గొన్నారు.





## ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి

**తెలంగాణ వీణ, మల్కాజిగిరి.**

గౌతమ్ నగర్ గేటు వద్ద ఆర్ యు బి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన పలు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. శనివారం బోయిన్పల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, దయానందనగర్ వెల్ఫేర్ అసోసియేషన్, మల్లికార్జున వెల్ఫేర్ అసోసియేషన్, సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, వాణి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేలు కలిసి గౌతమ్ నగర్ గేటు వద్ద నిత్యం గేటు పడడంతో రాకపోకలు సాగించే వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు దశాబ్ద కాలంగా గేటు పడడంతో అత్యవసరమైన 108 , ఫైర్ వాహనాలు రావడానికి ఆలస్యం అవుతుందని అలాగే కళాశాల పాఠశాల తోపాటు ఉద్యోగస్తులకు నిత్యం అవస్థలు తప్పడం లేదని పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి గౌతమ్ నగర్ లో ఆర్ యు బి, లేదా ఆర్ఓబి కానీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, కిరణ్ పట్నాయక్ కందిబండ నరసింహారావు, అచ్యుతరావు, నర్సింగ్ రావు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవిని గెలుచుకున్న అర్ఫాత్ అహ్మద్ ఖాన్

**తెలంగాణ వీణ న్యూస్ ఆదిలాబాద్**

ఇటీవల జరిగిన జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో అర్ఫాత్ అహ్మద్ ఖాన్ 2,945 ఓట్లు సాధించి ఆదిలాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్ష పదవిని గెలుచుకున్నారు.సాదాసీదా జీవనశైలి, కఠినమైన శ్రమ,ప్రజలకు సేవ చేయాలనే నిబద్ధత ఆయన్ను ప్రజాదరణ కలిగిన నాయకుడిగా నిలిపింది. ఆయన రాజకీయ ప్రస్థానం 2010లో ప్రారంభమైంది.అప్పట్లో ఆయన ఎన్ ఎస్ యు ఐ ఆదిలాబాద్ టౌన్ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.ఈ కాలంలో విద్యార్థుల సమస్యలను ఎత్తిచూపుతూ,యువతను రాజకీయాల్లో చురుకుగా పాల్గొనడానికి ప్రేరేపించారు.ప్రాంతీయ స్థాయి నాయకత్వం 2014 నుండి 2016 వరకు కొనసాగింది.అప్పుడు అర్ఫాత్ యూత్ కాంగ్రెస్ వార్డు అధ్యక్షుడిగా పనిచేశారు.ఈ సమయంలో ఆదిలాబాద్ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించి, ప్రజల మధ్య తన ప్రాచుర్యాన్ని పెంచుకున్నారు.సోషల్ మీడియా ద్వారా అనుసంధానం అవుతూ 2017 నుండి 2020 వరకు ఆయన ఎన్ ఎస్ యు ఐ ఆదిలాబాద్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహించారు.సోషల్ మీడియా ద్వారా పార్టీ సందేశాలను యువతకు చేరువ చేస్తూ,రాజకీయ సంబంధాలను ఆధునీకరించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం 2020 నుండి ఇప్పటివరకు పని కొనసాగిస్తున్నారు. ఎన్నికల్లో విజయం సాధించినందుకు బంధువులు,మిత్రులు,అభిమానులు, పుర ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి..... కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ, ఉప్పల్**

చిలుక నగర్ లో శ్రీ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో మహా భాగ్యమన్నారు.రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు ఉప్పల్ నియోజకవర్గం ప్రజలపై ముఖ్యంగా చిల్కానగర్ డివిజన్ ప్రజలపై ఉండాలని అన్నారు.కార్పొరేటర్ గీత ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లోని రేణుక ఎల్లమ్మ దేవాలయ పునః నిర్మాణ భాగంలో నూతన విగ్రహాన్ని ఇచ్చే అవకాశం మాకు దొరకడం ఎంతో మహాభాగ్యం అన్నారు.రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు చిలకనగర్ డివిజన్ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిల్కానగర్ డివిజన్ పుర ప్రముఖులు మొదలగువారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## వాహిని నగర్ కాలనీ వాసుల నీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే శ్రీ గణేష్..

**తెలంగాణ వీణ/ కంటోన్మెంట్**

కంటోన్మెంట్ ఆరో వార్డు వాహిని నగర్ లో ప్రజల నీటి సమస్య తీర్చడంకోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో వేస్తున్న పవర్ బోర్‌వెల్ ను శనివారం ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్.నీటి సమస్య ఉందని కాలనీ వాసులు గతంలో ఎమ్మెల్యే కు తమ సమస్యను విన్నవించారు. సమస్యను త్వరలోనే తీరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం తో ,ఆ నేపథ్యంలోనే బోర్‌వెల్ ను ప్రారంభించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు భానుక మల్లికార్జున్,బాణాల శ్రీనివాస్ రెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. బోర్‌వెల్ విషయంలో మాట నిలబెట్టుకుని వేసినందుకు ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.



# సిఎంను కలిసిన చక్రపాణి, దిల్ రాజు

**హైదరాబాద్,డిసెంబర్7(తెలంగాణ వీణ):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డా. బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీగా నియమితులైన ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈసంద ర్భంగా తనను విసిగా నియమించి నందుకు కృతజ్ఒతలు తెలిపారు. అలాగే సిఎం రేంవత్ కూడా చక్రపాణిని అభినందించారు. ఇకపోతే ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి టీమ్, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులైన దిల్ రాజు తదితరులు కూడా సిఎం రేవంత్‌ను కలిశారు. తనను ఎఫ్‌డిసి ఛైర్మన్‌గా నియిమించినందుకు దిల్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం దిల్‌రాజును అభినందించారు.



GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిర్భ తెలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# క్రీడలు



08 ఆదివారం డిసెంబర్ 2024


## క్రికెట్ చరిత్రలో అత్యంత వేగవంతమైన బాల్ వేసిన సిరాజ్

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ రెండో టెస్ట్ మ్యాచ్ డిసెంబర్ 6 నుంచి భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతోంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత జట్టు 295 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఇప్పుడు అడిలైడ్ ఓవల్‌లో పింక్ బాల్ టెస్టులో మాత్రం తొలి ఇన్నింగ్స్‌లో తడబడింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో భారత బ్యాట్స్‌మెన్ మౌనంగా ఉండగా, ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ విధ్వంసం సృష్టించాడు. ఇక బౌలింగ్ ప్రారంభించిన భారత్.. వికెట్ల కోసం తహతహలాడుతున్నారు. ఈ క్రమంలో మహ్మద్ సిరాజ్ తన బంతులలో ఆసీస్ బౌలర్లకు దడపుట్టిస్తున్నాడు. ఇందులో ఓ బంతి సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. అడిలైడ్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు వికెట్ల కోసం కష్టపడుతున్నారు. జస్ప్రీత్ బుమ్రాకు ఏకైక వికెట్ దక్కింది. హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్‌ల వికెట్ల కాలమ్ ఖాళీగా ఉంది. అయితే, సిరాజ్ తన బంతితో చర్చను వేడెక్కించాడు. ఒక వైరల్ వీడియోలో మీరు సిరాజ్ గంటకు 181.6 కిలోమీటర్ల వేగంతో బంతిని బౌలింగ్ చేయడాన్ని చూడొచ్చు. ఈ సంఘటన సిరాజ్ 10వ ఓవర్ అంటే ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 25వ ఓవర్ సమయంలో ఇది చోటు చేసుకుంది. క్రికెట్ చరిత్రలో ఇప్పటి వరకు ఏ బౌలర్ కూడా గంటకు 162 కిలోమీటర్ల వేగంతో బంతిని వేయలేకపోయాడు. గంటకు 181.6 కి.మీ వేగంతో బౌలింగ్ చేయడం ఇందులో చూడొచ్చు. అయితే, సిరాజ్ ఈ బాల్ డెలివరీ సమయంలో, స్పీడ్ గన్‌లో లోపం ఏర్పడి ఉండవచ్చు. దాని కారణంగా బంతి వేగం తప్పుగా చూపించినట్లు తెలుస్తోంది. క్రికెట్ మ్యాచ్‌లలో స్పీడ్ గన్‌లు పనిచేయకపోవడం కొత్త విషయం కాదు. ప్రపంచ క్రికెట్‌లో అత్యంత వేగంగా బంతి వేసిన రికార్డు పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ పేరిట ఉంది. ఆ సమయంలో, అక్తర్ తన పదునైన బౌలింగ్‌తో ప్రతి బ్యాట్స్‌మన్‌లో భయాన్ని సృష్టించాడు. 2003 వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లండ్‌తో ఆడుతున్నప్పుడు అతను గంటకు 161.3 కిలోమీటర్ల వేగంతో బంతిని వేశాడు. అతని ఈ రికార్డు 21 ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉంది. అదే ఓవర్‌లో అక్తర్ గంటకు 153.3, 158.4, 158.5, 157.4, 159.5 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయడం గమనార్హం. బ్యాట్స్‌మెన్ నిక్ నైట్ ముందున్నాడు. అక్తర్ ఈ ఓవర్ మెయిడిన్ ఓవర్ బౌలింగ్ చేయడం గమనార్హం.



## బీసీసీఐ నిర్ణయానికి యూసుఫ్ పఠాన్ మద్దతు

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) వచ్చే ఏడాది ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత జట్టును పాకిస్తాన్‌కు పంపకూడదన్న నిర్ణయానికి మాజీ ఆల్‌రౌండర్ యూసుఫ్ పఠాన్ పూర్తి మద్దతు తెలిపారు. యూసుఫ్, భారత్‌ను 2011 ప్రపంచకప్, 2007 టీ20 ప్రపంచకప్ విజయాల్లో కీలక పాత్ర పోషించిన ఆటగాడు, ఈ నిర్ణయాన్ని సమర్థిస్తూ బీసీసీఐ ఆటగాళ్ల భద్రతను ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యంగా చూసుకుంటుందని కొనియాడాడు."బీసీసీఐ ఎల్లప్పుడూ ఆటగాళ్ల భద్రతను, దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుంటుంది. కాబట్టి బోర్డు తీసుకున్న ఏ నిర్ణయం అయినా ఈ రెండు అంశాలకే అనుగుణంగా ఉంటుంది," అని యూసుఫ్తో అన్నారు.ఇదిలా ఉండగా, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) మొత్తం టోర్నమెంట్‌ను పాకిస్తాన్‌లో నిర్వహించాలన్న దృఢసంకల్పంతో ఉన్నది. కానీ తాజా పరిణామాలు ఈ నిర్ణయంపై కొంత మార్పు తెచ్చే అవకాశాలు చూపుతున్నాయి. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ , పీసీబీ 2027 వరకు జరిగే టోర్నమెంట్లలో హైబ్రిడ్ మోడల్‌ను అనుసరించేందుకు సూత్రప్రాయంగా ఒప్పందం కుదుర్చుకున్నట్లు నివేదికలు వెలువడినాయి.ఈ హైబ్రిడ్ మోడల్ ప్రకారం, రెండు దేశాలు తటస్థ వేదికపై తమ ఆటలను ఆడే అవకాశం ఉంటుంది. కానీ 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి అధికారిక హోస్ట్ అయిన ఈ విషయంలో ఇప్పటివరకు బహిరంగ వ్యాఖ్యానాలు చేయలేదు.2024-27 కమర్షియల్ సైకిల్ లో, పాకిస్తాన్ 2025 ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిథ్యమివ్వనుంది. తరువాత, మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భారత్‌లో జరుగనుంది, పురుషుల టీ20 ప్రపంచకప్ 2026లో భారత్-శ్రీలంక దేశాలు సంయుక్తంగా నిర్వహించనున్నాయి. ఈ వ్యవహారం దుబాయ్‌లో జరిగిన బోర్డు సమావేశాల్లో చర్చించబడినట్లు తెలిసింది. చర్చలు ఇంకా కొనసాగుతుండటంతో, ఛాంపియన్స్ ట్రోఫీపై తుదినిర్ణయం త్వరలో తీసుకోబడే అవకాశముంది.



## మైదానంలో ట్రావిస్ హెడ్‌తో సిరాజ్ ఘర్షణ

అడిలైడ్‌లో భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న పింక్ బాల్ టెస్టు రెండో రోజు మహ్మద్ సిరాజ్, ట్రావిస్ హెడ్ తలపడ్డారు. మైదానం మధ్యలో ఇద్దరి మధ్య మాటల యుద్ధం జరిగింది. అయితే భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్‌లో ఇలాంటి చిత్రాలు కనిపించడం మామూలే. అయితే, అడిలైడ్‌లో సిరాజ్, హెడ్ ఒకరినొకరు ఆగ్రహంతో ఊగిపోవడానికి ఓ కారణం ఉంది. ఈ గొడవ తెలియాలంటే ఆస్ట్రేలియా మొదటి ఇన్నింగ్స్‌లోని 82వ ఓవర్‌లో ఏం జరిగిందో చూడాల్సిందే. సిరాజ్ వేసిన ఓవర్లో 4 బంతుల్లో వాతావరణం అంతా మారిపోయింది. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 82వ ఓవర్ వేయడానికి వచ్చిన సిరాజ్ వేసిన తొలి బంతికి ట్రావిస్ హెడ్ ఫోర్ కొట్టాడు. ఆ తర్వాత రెండో బంతికి అతను రన్ చేయలేకపోయాడు. సిరాజ్ వేసిన ఈ ఓవర్ మూడో బంతికి హెడ్ సిక్స్ కొట్టాడు. ఆ తర్వాత నాలుగో బంతికి సిరాజ్ వికెట్లను చెదరగొట్టాడు. ఆ తర్వాత సిరాజ్ ఆవేశంలో ఊగిపోయాడు. ఈ క్రమంలో హెడ్ కూడా ధీటుగా సిరాజ్ వైపు చూస్తూ ఏదో అన్నాడు. ఈ క్రమంలో ఇద్దరు ఆటగాళ్లు ఒకరినొకరు చూసుకుంటూ దూకుడుగా కనిపించారు. భారత్‌పై హెడ్‌కి ఉన్న ప్రేమ ప్రపంచ క్రికెట్‌లో ప్రసిద్ధి చెందింది. అడిలైడ్‌లో కూడా అతను టీమ్ ఇండియాపై సెంచరీతో చెలరేగాడు. అడిలైడ్ టెస్టులో, అతను 141 బంతుల్లో 17 ఫోర్లు, 4 సిక్సర్లతో 140 పరుగులు చేశాడు. భారత్‌పై చివరి 6 ఇన్నింగ్స్‌ల్లో ఇది అతనికి రెండో సెంచరీ, నాలుగో ఫిఫ్టీ ప్లస్ స్కోరు. ట్రావిస్ హెడ్ సెంచరీతో ఆస్ట్రేలియా తన మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ స్కోర్‌ను దాటడమే కాకుండా భారీ ఆధిక్యాన్ని కూడా సాధించింది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 180 పరుగులు చేసింది. అడిలైడ్ టెస్టులో ఇంకా 3 రోజుల ఆట మిగిలి ఉంది. ఈ మ్యాచ్ ఫలితం తేలిపోతుందని ఇప్పటికే అర్థమైంది. రెండో రోజు మూడో సెషన్‌లో ఆస్ట్రేలియా 337పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో ఆసీస్ జట్టు 157 పరుగుల ఆధిక్యం సాధించింది. ఇక భారత బౌలర్లలో సిరాజ్, బుమ్రా తలో 4 వికెట్లు పడగొట్టారు.

## డే/నైట్ టెస్ట్ చరిత్రలోనే అత్యంత వేగంగా శతకం

### చరిత్ర సృష్టించిన ట్రావిస్ హెడ్

ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ చరిత్ర సృష్టించాడు. డే/నైట్ టెస్ట్ చరిత్రలోనే అత్యంత వేగంగా శతకం బాదిన బ్యాటర్‌గా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా టీమిండియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న పింక్ బాల్ మ్యాచ్‌లో ట్రావిస్ హెడ్ 111 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకొని ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలో తన పేరిట ఉన్న రికార్డ్‌ను తనే తిరిగ రాసాడు. 2022లో ఇంగ్లండ్‌తో హోబర్ట్ వేదికగా జరిగిన పింక్ బాల్ మ్యాచ్‌లో 112 బంతుల్లో శతకం సాధించాడు. పింక్ బాల్ టెస్ట్‌ల్లో అత్యంత వేగంగా శతకం బాదిన టాప్-3 బ్యాటర్లలో ట్రావిస్ హెడ్ ఉన్నాడు. వెస్టిండీస్‌తో ఓవల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో 125 బంతుల్లో ట్రావిస్ హెడ్ శతకం సాధించాడు. పింక్ బాల్ టెస్ట్ చరిత్రలోనే అత్యధిక సెంచరీలు బాదిన రెండో ఆసీస్ బ్యాటర్‌గా ట్రావిస్ హెడ్ రికార్డ్ సాధించాడు. ఈ జాబితాలో మార్నస్ లబుషేన్ 4 శతకాలతో టాప్‌లో ఉండగా.. ట్రావిస్ హెడ్ మూడు సెంచరీలతో రెండో స్థానంలో నిలిచాడు. ఓవరాల్‌గా ట్రావిస్ హెడ్‌కు ఇది 8వ శతకం.ట్రావిస్ హెడ్(141 బంతుల్లో 17 ఫోర్లు, 4 సిక్స్‌లతో 140) విధ్వంసకర శతకంతో ఈ మ్యాచ్‌పై ఆసీస్ పట్టు బిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోర్ దిశగా సాగుతున్న ఆసీస్ ఇప్పటికే 147 పరుగుల ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. ట్రావిస్ హెడ్‌తో పాటు మార్నస్ లబుషేన్(126 బంతుల్లో 9 ఫోర్లతో 64) హాఫ్ సెంచరీతో రాణించాడు. ప్రస్తుతం క్రీజులో ప్యాట్ కమిన్స్(8 బ్యాటింగ్), మిచెల్ స్టార్క్(17 బ్యాటింగ్) ఉన్నారు.భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు తీయగా.. మహమ్మద్ సిరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు. నితీష్ కుమార్ రెడ్డి, రవిచంద్రన్ అశ్విన్ తలో వికెట్ తీసారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 44.1 ఓవర్లలో 180 పరుగులకు కుప్పకూలింది. తెలుగు తేజం, యువ ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి(54 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 42) దూకుడుగా ఆడగా.. కేఎల్ రాహుల్(64 బంతుల్లో 6 ఫోర్లతో 37), శుభ్‌మన్ గిల్(51 బంతుల్లో 5 ఫోర్లతో 31) పర్వాలేదనిపించారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్(6/48) ఆరు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, స్కాట్ బోలాండ్ రెండేసి వికెట్లు పడగొట్టారు.




## మిచెల్ మార్ష్ వికెట్ విషయంలో వివాదం

అడిలైడ్ టెస్టులో థర్డ్ అంపైర్ నిర్ణయం సంచలనం సృష్టించింది. పెర్త్ టెస్టు తర్వాత మరోసారి టీమ్‌ఇండియాపై చెత్త నిర్ణయాలు తీసుకుంటుందంటూ ఆరోపణలు వస్తున్నాయి. నిజానికి, పింక్ బాల్ టెస్ట్ రెండో రోజున, అశ్విన్ వేసిన బంతికి మిచెల్ మార్ష్ ఎల్‌బిడబ్ల్యూ అప్పీల్ చేశారు. దానిని ఫీల్డ్‌లో ఉన్న అంపైర్ నాటౌట్‌గా ప్రకటించాడు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా భారత జట్టు డీఆర్ఎస్‌ను ఉపయోగించినప్పటికీ విజయం సాధించలేదు. ఎందుకంటే, సరైన విచారణ లేకుండానే థర్డ్ అంపైర్ మార్ష్‌కు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాడు. అంపైర్ నిర్ణయంతో భారత ఆటగాళ్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 64వ ఓవర్లో మార్ష్ వికెట్ పడటంతో వివాదం నెలకొంది. ఈ ఓవర్ నాలుగో బంతికి ఎల్‌బీడబ్ల్యూ కోసం అప్పీల్ వచ్చింది. టీమ్ ఇండియా సమీక్షించినప్పుడు, థర్డ్ అంపైర్ స్నికో మీటర్‌ను మాత్రమే తనిఖీ చేశాడు. ఏకకాలంలో వచ్చిన శబ్దం కారణంగా, బంతి ముందుగా మార్ష్ బ్యాట్‌కు తగిలిందని భావించాడు. ఈ విషయంలోనే వివాదం నడుస్తోంది. ప్రోటోకాల్ ప్రకారం, ఇటువంటి పరిస్థితులలో బాల్ ట్రాకింగ్, అల్ట్రా ఎడ్జ్ గమనించాల్సి ఉంటుంది. కానీ, థర్డ్ అంపైర్ దానిని తనిఖీ చేయలేదు. ఈ నిర్ణయంపై వ్యాఖ్యాతలు కూడా ఆశ్చర్యపోయారు.

# తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా దిల్‌రాజు



టాలీవుడ్ అగ్ర నిర్మాత దిల్ రాజుకు తెలంగాణ ప్రభుత్వం కీలక పదవి కల్పించింది. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఆయనను నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యార్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీచేశారు. ఆయన ఈ పదవిలో రెండేండ్ల పాటు కొనసాగనున్నారు. దిల్ రాజు అసలు పేరు వెంకటరమణా రెడ్డి. 1990లో పెళ్లి పందిరి సినిమాతో డిస్ట్రిబ్యూటర్‌గా కెరీర్ ప్రారంభించారు. అనంతరం దిల్ సినిమాతో నిర్మాతగా మారారు. ఆ చిత్రం విజయం సాధించడంతో ఆయన పేరు దిల్ రాజుగా మారింది. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై సినిమాలు నిర్మిస్తున్నారు. భారీ బడ్జెట్ సినిమాలే కాకుండా చిన్ని చిత్రాలు కూడా నిర్మిస్తూ అనేకమందికి అవకాశాలు కల్పిస్తున్నారు. ఇండస్ట్రీలోకి కొత్తగా వస్తున్నవారిని ప్రోత్సహించేందుకు గాను దిల్ రాజు డ్రీమ్స్ పేరుతో కొత్త బ్యానర్ ప్రారంభిస్తున్నానని ఇటీవలే ప్రకటించారు. దీనికోసం ఒక వెబ్‌సైట్‌ను కూడా లాంచ్ చేయనున్నారు. ఆయన ప్రస్తుతం మూడు సినిమాలకు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. అగ్రదర్శకుడు శంకర్, రామ్‌చరణ్ కాంబినేషన్‌లో ఆయన నిర్మించిన భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్' జనవరి 10న, వెంకటేశ్ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా జనవరి 14న విడుదల కానున్నాయి. వీటితోపాటు వేణు శ్రీరామ్ దర్శకత్వంలో 'తమ్ముడు' సినిమాను దిల్ రాజు నిర్మిస్తున్నారు.

# ఇంకేప్పుడు నటించొద్దు అన్నారు..? : రష్మిక

'పుష్ప 2'తో పాన్ ఇండియా స్థాయిలో అభినందనలు అందుకుంటున్న అందాల రష్మిక.. తన తాజా ఇంటర్వ్యూ ద్వారా ఆనందాన్ని వ్యక్తంచేస్తూ.. పలు ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. "శ్రీవల్లి' లాంటి పాత్ర చేసినందుకు నన్నందరూ మంచి నటి అని మెచ్చుకుంటున్నారు. కానీ నా స్కూల్ టైమ్‌లో ఓసారి స్టేజ్ షో చేశా. అది ఎవరికీ నచ్చలేదు. కొందరైతే.. 'ఇంకెప్పుడూ నటించకు' అని ఉచిత సలహా కూడా పారేశారు' అంటూ అందంగా నవ్వేసింది రష్మిక. ఇంకా చెబుతూ 'పదిమందిలో ఉన్నప్పుడు అక్కడ నన్నెవరూ నవ్వుతూ పలకరించకపోతే.. ఆ ప్రదేశంలో నేనుండలేను. అది నా బలహీనత. అంతేకాదు, కొన్ని రూమర్ల వల్ల కూడా కన్నీరు పెట్టుకున్న సందర్భాలున్నాయి. నా రెమ్యునరేషన్ గురించి ఏవేవో రాశారు. నిజానికి డబ్బు గురించి అస్సలు పట్టించుకోను. తొలి సినిమాకు తీసుకున్న పారితోషికం కేవలం రెండున్నర లక్షలు. నాకు క్యారెక్టర్ ముఖ్యం. అయితే.. డబ్బు తక్కువ ఇచ్చినా పర్లేదు కానీ.. ఫ్రీగా మాత్రం చేయకూడదనేది నా పాలసీ' అని చెప్పారు 'ఓ మంచి బయోపిక్‌లో నటించాలి. అలాగే.. 'బాహుబలి'లో దేవసేన లాంటి పాత్ర చేయాలి. ఈ రెండు కోరికలు ఎప్పుడు తీరతాయా అని ఎదురు చూస్తున్నా' అని తెలిపారు రష్మిక. ప్రస్తుతం రెయిన్‌బో, ది గర్ల్‌ఫ్రెండ్, కుబేర, సికిందర్, ఛావా, థామ చిత్రాల్లో నటిస్తూ ఆమె బిజీబిజీగా ఉన్నది.



# పుష్ప 2 కు అండగా నిలిచన జాన్వీకపూర్




అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2' సినిమాకు హాలీవుడ్ చిత్రం ఇంటర్‌స్టెల్లార్ సినిమాకు సంబంధించి ఉత్తరాదిలో వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. హాలీవుడ్ దర్శకుడు క్రిస్టోఫర్ నోలాన్ దర్శకత్వంలో వచ్చిన చిత్రం ఇంటర్‌స్టెల్లార్. 2014లో విడుదలైన ఈ చిత్రం హాలీవుడ్‌లోనే కాకుండా ఇండియాలోను మంచి కలెక్షన్లు సాధించింది. అయితే ఈ సినిమా 10 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మేకర్స్ రీ రిలీజ్ ప్లాన్ చేశారు. ఈ సినిమాను ఐమాక్స్ వెర్షన్ మాత్రమే రిలీజ్ చేయనుండగా.. ఇండియాలో కాకుండా వరల్డ్ వైడ్‌గా విడుదల చేస్తుంది చిత్రబృందం. దీనికి ముఖ్య కారణం ఇండియాన్ ఐమాక్స్‌ల్లో 'పుష్ప 2' ఉండటం. దీంతో ఇండియన్స్‌కు అసలు సినిమాలు చూడడం రాదని.. సైన్స్ ఫిక్షన్ వదిలేసి మాస్ సినిమాలకు ఎంకరేజ్ చేస్తున్నారని కొందరూ కామెంట్లు చేయడం మొదలుపెట్టారు. అయితే ఈ వివాదంపై బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ స్పందిస్తూ.. 'పుష్ప2' సినిమాకు మద్దతుగా నిలిచింది. జాన్వీ మాట్లాడుతూ.. 'పుష్ప 2' కూడా ఒక సినిమానే కదా.. ఇంటర్‌స్టెల్లార్ సినిమాతో ఈ సినిమాను పోలుస్తూ ఎందుకు తక్కువ చేస్తున్నారు. ఏ హాలీవుడ్ సినిమాను మీరు సపోర్ట్ చేస్తున్నారో వాళ్లే ఇప్పుడు ఇండియన్ సినిమాల గురించి చర్చించుకుంటున్నారు.. ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ మనం మాత్రం మన సినిమాలను తక్కువ చేసుకుంటూ మనల్ని మనమే అవమానించుకుంటూ ఉండిపోతున్నాం. ఇలాంటివి చూసినప్పుడు బాధగా ఉంటుంది అంటూ జాన్వీ రాసుకోచ్చింది. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్ట్ వైరల్‌గా మారింది.

# సాయిపల్లవితో నటించాలంటే భయం : చైతన్య

టాలీవుడ్ అగ్ర కథానాయికలలో సాయిపల్లవి ఒకరు. భానుమతి హైబ్రిడ్ పిల్లా అంటూ ఫిదా సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే కుర్రకారు మనసులను దోచుకుంది ఈ భామ. అనంతరం మిడిల్ క్లాస్ అబ్బాయి, పడి పడి లేచే మనసు, లవ్ స్టోరీ, శ్యామ్ సింగరాయ్, విరాట పర్వం తదితర చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ప్రస్తుతం నాగ చైతన్యతో తండేల్ అనే సినిమాలో నటిస్తుంది. అయితే రీసెంట్‌గా ఒక టాక్ షోలో పాల్గోన్న నాగ చైతన్య సాయి పల్లవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. దగ్గుబాటి హెూస్ట్‌గా చేస్తున్న టాక్ షో ది రానా దగ్గుబాటి షో. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రసారమవుతున్న ఈ షోలో రీసెంట్‌గా నాగ చైతన్య గెస్ట్‌గా వచ్చాడు. అయితే షోలో భాగంగా రానా సాయి పల్లవి గురించి అడుగగా.. చైతూ మాట్లాడుతూ.. సాయిపల్లవితో నటించాలి అన్న.. డాన్స్ చేయాలన్న భయం వచ్చేస్తది బావ (రానా). నువ్వు సాయిపల్లవితో విరాట పర్వం సినిమా చేసి ఒక్క సాంగ్ కూడా పెట్టకుండా భలే తప్పించుకున్నావు. కానీ నాకు అలా లేదు తనతో చేసేటప్పుడు నేను బానే చేస్తున్నానా అని సందేహం వస్తుంది అంటూ నాగ చైతన్య చెప్పుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.



# ప్లీజ్ అలాంటి సినిమాలు తీయొద్దు : అమీర్‌ఖాన్



పురుషాధిక్యాన్ని, పితృస్వామ్య భావనలను ప్రతిబింబించే సినిమాలను తాను వ్యతిరేకిస్తానని, అలాంటి కథలు సమాజాన్ని కొన్ని ఏళ్లు వెనక్కి తీసుకెళ్తాయని వ్యాఖ్యానించారు బాలీవుడ్ అగ్ర నటుడు, మిస్టర్ పర్‌ఫెక్షనిస్ట్ అమీర్‌ఖాన్. ఇటీవల ఓ అంతర్జాతీయ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పైవిధంగా స్పం దించారు. 'గతకొంతకాలంగా మేల్ డామినేట్ స్టోరీస్ ఎక్కువగా వస్తున్నాయి. దశాబ్దాల కిందటే సమసిపోయిన పితృస్వామ్య భావాలను ప్రోత్సహించే కథాంశాలను తెరకెక్కిస్తున్నారు. అలాంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలను సాధిస్తున్నాయి. ఈ ధోరణి మంచిది కాదు. ఇప్పుడు సమాజం అన్ని రంగాల్లో ఆధునిక ఆలోచనలతో పురోగమిస్తున్నది. అయినా ఇప్పటికీ పరిష్కారించాల్సిన సామాజిక సమస్యలున్నాయి. వాటిపై దృష్టి పెడితే సమాజ అభ్యున్నతికి సృజనాత్మక మార్గంలో సహాయం చేసినవాళ్లమవుతాం. స్త్రీకి కొంతమేరకే స్వేచ్ఛనివ్వాలనే ఆలోచనలు పురుషుల్లోని అభద్రతాభావాన్ని సూచిస్తాయి. నేటి స్త్రీలు స్వీయ నిర్ణయాలతో ముందుకెళ్తున్నారు. వారిని ప్రోత్సహించాల్సిన బాధ్యత పురుషలపై ఉంది' అని అమీర్ వ్యాఖ్యానించారు. స్త్రీ సాధికారత ప్రధానాంశంగా ఆయన నిర్మించిన 'లాపతా లేడీస్' చిత్రం ప్రశంసలతో పాటు ఈ ఏడాది భారత్ నుంచి ఆస్కార్ బరిలో పోటీపడుతున్న అధికారిక చిత్రంగా నిలిచింది. ప్రస్తుతం అమీర్‌ఖాన్ 'తారే జమీన్ పర్' సీక్వెల్‌ను తెరకెక్కిస్తున్నారు. వచ్చే ఏడాది విడుదల కానుంది.

# చిరంజీవి విశ్వంభరా ఆరోజైనా..

చిరంజీవి 'విశ్వంభర' సినిమా కోసం మెగా అభిమానులంతా ఆతృతగా ఎదురుచూస్తున్నారు. నిజానికి ఈ సినిమా సంక్రాంతికి రావాల్సింది. కానీ 'గేమ్ చేంజర్' సంక్రాంతికి వస్తుండటంతో 'విశ్వంభర'ని వాయిదా వేయాల్సొచ్చింది. ఇటీవలే చిత్రీకరణ పూర్తిచేశారు. రిలీజ్ డేట్‌ని మాత్రం మేకర్స్ ప్రకటించలేదు. అయితే.. అందుతున్న సమాచారం ప్రకారం ఈ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయడానికి నిర్మాతలు వి.రామకృష్ణారెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి, విక్రమ్‌రెడ్డిలు సన్నాహాలు చేస్తున్నారట. ఇదిలావుంటే.. అటు ఇటుగా అదేటైమ్‌లో ప్రభాస్ 'రాజా సాబ్' సినిమా కూడా విడుదలకు సిద్ధమవున్నది. ఏప్రిల్ రెండోవారంలో 'రాజా సాబ్' రిలీజ్ కానున్నట్లు గతంలోనే చిత్రయూనిట్ ప్రకటించింది. అయితే.. ప్రభాస్ అనుబంధ సంస్థ యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న 'విశ్వంభర'కు పోటీగా, ప్రభాస్ 'రాజా సాబ్' రావడం జరిగే పని కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఏమవుతుందో చూడాలి. ఇదిలావుండగా ఇటీవలే చిరంజీవి కొత్త సినిమా ప్రకటన వెలువడిన విషయం తెలిసిందే. యువ దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహించనున్నారు. వచ్చే ఏడాది ద్వితీయార్థంలో సెట్స్‌మీదకు వెళ్లనుందని సమాచారం.

# అమీర్‌ఖాన్ తనయుడితో సాయిపల్లవి ప్రేమాకథ

దక్షిణాదిలో తిరుగులేని గుర్తింపును సంపాదించుకున్న అగ్ర కథానాయిక సాయిపల్లవి ఇప్పుడు బాలీవుడ్‌పై దృష్టి పెడుతున్నది. 'రామాయణ' చిత్రం ద్వారా ఆమె హిందీ చిత్రసీమలోకి అడుగుపెడుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో పాటు అమీర్‌ఖాన్ తనయుడు జునైద్‌ఖాన్‌తో కలిసి ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నది. అమీర్‌ఖాన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు సునీల్‌పాండే దర్శకుడు. ఈ చిత్రానికి 'ఏక్ దిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ విషయాన్ని అమీర్‌ఖాన్ స్వయంగా వెల్లడించారు. హృద్యమైన ప్రేమకథాంశమిదని, ఈ సినిమాతో సాయిపల్లవి ఉత్తరాది యువతకు చేరువవుతుందని చిత్రబృందం పేర్కొంది. ఇదిలావుండగా ఇటీవల విడుదలైన 'అమరన్' చిత్రంలో సాయిపల్లవి అద్భుతాభినయానికి సర్వత్రా ప్రశంసలు లభిస్తున్నాయి. ఈ సినిమా బాలీవుడ్‌లో కూడా హిట్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి హిందీ సినిమాల తాలూకు అప్‌డేట్స్‌పై అక్కడి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written